

# రాజ్యలక్ష్మి

శ్రీ పద్మనాభం.

వెంకటేశ్వరరావు రాజా రామమోహనరాయల కాలమునుండియు ప్రౌఢ వివాహవాది. తన వివాహము తన పదునొకండవ యేటనే జరిగిపోయినందుకొక కించ అతనిని బాధించుచునే యుండెను. అతనిభార్య వరలక్ష్మికి వన్నె తక్కువలేదు. చదువురానిశుంఠ కాదు. ఎన్నో పాటలు శ్లోకములు కంఠతా వచ్చుటయే కాక భారత రామాయణ ప్రబంధాదులను చదివి అర్థము చేసికొనగలదు. సత్కాలక్షేపమునందు ఆమెకు సరదా యెక్కువ. ఇంటి వ్యవహారము లిమ్ముగా నిర్వహించు దక్షత కలది. అయితేనేమి? ఆమెకు పతియేదైవము. అతనికెదురాడి యెఱుగదు. అతని యభిప్రాయములముందు తన యభిప్రాయము మంచిదైనను సరే చంపివేసుకొనును. ఈ లక్షణమును కాస్త విశాల దృష్టితో చూచినయెడల ఆమెయెడల పురుషుని కభినంద దృష్టియో, తన చిన్నతనమును నిందించుకొను దృష్టియో యేదో యుండవలసినది. కాని మెత్తనివాళ్ళని, కాస్త లొంగుబాటు వాళ్లని చూడగానే మీదనెక్కి స్వారి చేయుటయేగాక వారి సుగుణముల నెల్ల మరచి అవజ్ఞతా దృష్టితో తిలకించుట కొందరికి సహజ లక్షణము. వెంకటేశ్వరరావుగారు ఆ తరగతికి చెందినవాడు.

వరలక్ష్మికి లోకజ్ఞానములేదని, మూర్ఖపుచదువులు స్తోత్రములు పఠించుచుండునని, తనపై నెదురుతిరిగి తన యభిప్రాయములను నిలబెట్టుకొనదని, పట్టి నసవని యేనాడో అతనిలో నొక యభిప్రాయము పాతుకొనినది. తన యభిప్రాయములయెడ నామె తిరుగబడదని దృఢముగా తెలుసుకొని ఆమెయెడల ననవరతము నవీన సంస్కారపు లెచ్చర్లు కురిపించుచుండువాడు. భార్య మాటాడక పోవుటవలన తనకు మరి యడ్డులేదనుకొనువాడు. ఈవిధముగా వారి పదునారేండ్లు కాపురము జరిగినది. ఒక్కర్తే కూతురు. రాజ్యలక్ష్మియని అతనే ఆమెకొక ముద్దుపేరుపెట్టి లాలించుచుండెను. ఆమెకు పన్నెండవ యేడు జరుగుచుండెను.

కుమారుల వివాహములకై స్త్రీలంత వేగపడరు కాని కుమార్తెల వివాహములకై ఆదుర్దాపడని వనితలుండరు. వివాహపు వయస్సుదాటి చిల్లర తిరుగుడులను తిరిగినచో నిందలు. అట్లుతిరిగిన కుఱ్ఱవాళ్లపై [illegible]యుండును. కన్యలు అట్లు తిరుగనొల్లరు తిరగరు నిజమే కాని అట్లు తిరిగినచో కలిగెడు కళంకము కేవలము వారితో ఆగిపోక తమ తల్లిదండ్రులకు కుటుంబమునకు కులమున కంతటికిని ప్రాకిపోవునని యొకానొకరీతి జంకు భరతఖండపు కుటుంబముల నెల్ల యావరించియున్నది. ఈ కారణముచేత కన్యల పెంపకము నందు బుద్ధులు గఱపుటయందు యుక్త వయస్సు దాటిపోకుండ వివాహములు చేయుటయందు, యెంచియెంచి సాధ్యమైనంత సంప్రదాయ సిద్ధమైన సంబంధములు సేయుటయందు, ముద్దు ముచ్చటలు తీర్చుట

యందు భారత నారీమణులు తమ పుత్రులయెడల కంటె గూడ యెక్కువ శ్రద్ధ తీసికొందురు. పుత్రులు కలుగ లేదను చింతకంటె స్త్రీలకు పుత్రికలు లేమివలన చింత యెక్కువ యనవచ్చును.

వీరి కాపురస్థలము పది బ్రాహ్మణ కొంపలును అనేక యితర శ్రీమంత సంసారుల భవనములును కల కొత్తవరమను గ్రామము. పిత్రార్జితమైన నాలుగు యకరముల మాగాణిపొలము అతని యాస్తి.

పల్లెటూరు గనుక కూరనారలు మొదలగు వాని కెక్కువ ఖర్చులు ఉండవు. ఉచితరీతిని కాలక్షేపము చేయుచుండెను. దీనికి సాయము విస్తారము కుటుంబ భారములేదు. రాజ్యలక్ష్మి మెడలో నెవరిచేతనైనా ఒక త్రాడుముక్క కట్టించినచో అతని జన్మ సార్థకమైనట్లే. ఆమె రూప లావణ్యములు, విద్యాబుద్ధులు, పనిపాటులు, కుటుంబ సంప్రదాయము, తండ్రిగారు కాస్తయో కూస్తయో తీర్చగల ముద్దుముచ్చటలుచూచి యెంత మందియో సమీప గ్రామములవారు పిల్ల నడుగ వచ్చుచుండిరి. కాని వెంకటేశ్వరరావుకు ప్రౌఢ వివాహముల కెక్క బాగుగా తలకెక్కి పోయినది. బందరులో యెట్టి సంఘ సంస్కారపు లెచ్చరును ఏప్రాంతమువారు ఏ భాషలో నీయబోవుచున్నను రైలుఖర్చులు పెట్టుకొని వెళ్ళి విని, యానందిచి వచ్చుచుండెడివాడు. ఆడుపిల్లలకు పదు నాలుగో పదునారో యేడులు దాటేవరకు వివాహములు సేయరాదని యాతని దృఢ విశ్వాసము. ఇంతకు వ్యతిరేకములైన సంప్రదాయము లెవ్వియున్నను వానిని బ్రద్దలు కొట్టవలెనని అతని నిశ్చయము. ఇట్టి పౌరుష ప్రతాపములు అన్యదేశములలో మిన్నంట కీర్తింపబడినను భరతఖండ సనాతనుల మధ్య దమ్మిడికి కొరగాక హేళన పాత్రము లేననికూడ అతనికి తోచలేదు.

వరలక్ష్మి: "కానండీ అమ్మ వచ్చినప్పుడు కొనాలి, కొనవచ్చినప్పుడమ్మవాలి. ఎంతమందో సంప్రదాయస్థులు మీ పిల్లను చేసుకుంటామని సూచనలు చేస్తున్నప్పుడు ఈ విధముగా తృణీకరిస్తూ వుంటే సంఘమునందు మనకు మున్ముందు నీళ్లు పుట్టునా? తృణీకరించిన వాళ్లని లోకులు బహూకరిస్తారా?"

వెంక: "నా అభిప్రాయములను వారు గుర్తించి ఓపికపట్టి యుండవలెను కాని వారడిగినారు గదాయని నేను తొందరపడి పోవుదునా?"

వర: "లోకుల అభిప్రాయమును మీరింతగా గుర్తించకున్నప్పుడు మీ అభిప్రాయములను కొని యాడెడి దాకా వారికేమి పట్టినది? నేనింత గట్టిగా మీతో నెన్నడును వాదించి యుండలేదు. కాని నాకు రాజ్యలక్ష్మి యంటే ప్రాణముతో సమానము. మీ అభిప్రాయముల కోసము ఆమె యేగోతిలో పడిపోవలసి వస్తుందో నే నూహించలేను. తోడి యీడు వారందరును వరలక్ష్మి నోముల కత్త వారిండ్లకువెళ్ళి కాసులు పెట్టుకొనివచ్చి కులుకుతూ వుంటే యీామె ముగ్ధగనుక తల వంచి పూరకుంటుంది. మీ అభిప్రాయము లెట్లట ఉండనీయండి—ఆమెయెడల మీరు జాలి వహించవలసి యుంటుంది. పెండ్లి పన్నెండవ యేటనైతేనేమి పదు నాలుగవ యేటనైతేనేమి? పెండ్లి కాగానే కాపురమునకు పంపించేస్తామా యేమిటి? దొరలు మొదలగు జాతులలో వివాహములన్నను సంధానములన్నను ఒక్కటేకనుక పద హారో యేటో పద్ధెనిమిదవయేటో రెండూ ఒక్కసారే జరిపేసుకుంటారు. మనలో వివాహమంటే సంధానమను అర్థమే లేదు. సంధానమునకు వివాహమునకు పెండ్లి అయిన నాలుగేండ్లకుకాని యెట్టిసంబంధమ్మును కుదరదు. ఏమైనాసరే మీఅభిప్రాయములను పునర్విమర్శన చేసుకొనుట యోగ్యముకాదేమో బాగా అలోచించుకోండి. చిన్నతనములందు ఇటువంటి వెట్టివెట్టి వెకిలి కేకలువేసిన వారెందరో ప్రౌఢవయస్సులో జ్ఞానముపొంది సంఘధర్మములను శిరసావహించినారు. వారెవరూ బానిసలుకారు. మీపాటి స్వాతంత్ర్యప్రియము వారికినికలదు......"

ఈ లెచ్చరు వింటూవుంటే వెంకటేశ్వరరావునకు

ఆశ్చర్యము వేసింది. ఏదో సంఘమర్యాదకులోబడి వరలక్ష్మి తన యెడల యున్నాళ్లును వినయముచూపినదేకాని, నాన నెట్టుకుంటే యెట్టిమాటలైన నాడగలదని అతనికి భయమువేసినది. సనాతన పిశాచమావేశించిన వారొకటి చేయగలరు ఒకటిచేయలేరు అనునదిలేదని అతనికితోచినది. పురాణములలోని రంకులకు బొంకులకు అమానుష చర్యలకు ఆవేశపువర్ణనలకు అన్నిటికిని ఆ సనాతనతయే కారణమని అతనికిప్పుడు మరీస్పష్టమైనది. ఏమైనాసరే ఈసనాతనత్వ పిశాచముముందర తానోడిపోనని అతను దృఢనిశ్చయము చేసుకున్నాడు. ఇదివరకు వచ్చెడి సంబంధములకు అతడు మర్యాదగాను విధేయతతోను నిరాకరించెడివాడు. ఈ తరువాతను వచ్చినకొందరు పెద్దకుటుంబములవారిని ఇతడు తృణీకారదృష్టితో ఏవగింపు మాటలాడినాడని పుకారుపుట్టినది. దీనితోకూడ సంబంధములు అడగరావడము సమాధానములు చెప్పడము అనే రెండు కష్టములనతడు గట్టెక్కినాడు. నేనెందుకు రవ్వపడవలెనని నిశ్చయించుకొని భార్యవేదాంత మార్గమున రామనామచింతనము చేసుకొనుచున్నది. కుఱ్ఱదానిమనసులో యెట్టి భావములున్నవో యే పండితుడు లేక కవీంద్రుడూహించగలడు. వివాహయోగ్యమైన వయస్సుగల కన్యల డెందము లగాధమైన వనియు, వారిని కేవలము చిన్నచిన్న ముద్దుమురిపెములతో లాలించి త్రోసివేయుట అపచారమనియు, అన్యసంప్రదాయపుకన్యలవలె వారికి సంధానపు తొందరలులేకున్నను నాటివరకు తమ అన్నలను తమ్ములను ప్రేమించుకొనుచున్నట్లే నాటినుండి తనవాడతని పిలచుకొనగల ఒక పురుషుని కనుగొనుటకై వారి చిత్తము లువ్విళులూరుచుండుననియు ఈ మహారహస్యము నెఱిగిన విజ్ఞానులు కలవగుచున్నారు.

నిజముగా రాజలక్ష్మి తన నాథుడని చూచియానందించ గల పురుషుని మొగమునకై కరవుపట్టిపోవుచున్నదనుట ఆశ్చర్యముకాదు. ఆమెకు పదునాలుగవయేడువచ్చినది. రజస్వల అయినది. ఆ కాలములో ఇట్టి ఉదాహరణములు పల్లెటూళ్ళలో అరుదు. నలుగురును నాలుగువిధముల నేవేవో సొడ్డుపెట్టజొచ్చిరి. స్వాతంత్ర్య ప్రియుడగు వెంకటేశ్వరరావు పల్లెటూరు విడచి బందరు కాపురముమార్చుకున్నాడు. అక్కడఖర్చులా యెక్కువ కొతవరమునుండి దినుసులు తెచ్చుకొనుటయా కష్టము. అయినను అన్నికష్టములను భరించుకొనుచున్నాడు.

పట్టణములు సంస్కారములకు నిలయములనుకొని భ్రమపడి అతను బందరుచేరుకున్నాడేకాని అక్కడకూడా సనాతనఛాంధసాలే అతనికి కనుపించినవి. నూటికి తొంభై అయిదుగురు పురాణయుగమునాటివారు. తక్కిన అయిదుగురును పట్టణమున కైదుమూలలలో నివాసమున్నారు. వారికేమి? మహారాజులు శ్రీమంతులు వారెక్కడుంటే సమస్తమైనవారును అక్కడకే వెళ్లుతారు. కాని పల్లెటూరు విడచివచ్చిన వెంకటేశ్వరరావును ఆదరించి పలకరించెడి వారెవ్వరును లేకపోయిరి సరేగదా పండుగ పర్వములకైయిరుగుపొరుగువారిని పిలచినను వెళ్లెడివారు అరుదుగానుండిరి.

కాని యెవరెవరో కొందరు యువకు లాయింటికి వెళ్లి వేంకటేశ్వరరావుగారితో కాస్త సల్లాపములుసలిపి, వీలయితే రాజ్యలక్ష్మిపైనొక క్రీగంటి చూపు విసరి ఆనందించిపోవుచుండెడివారు. తల్లి కట్టి పను లిష్టములేకున్నను పెనిమిటి యేవో కారణములు కలిపించి పిలచుచుండుట చేతను, రాజ్యలక్ష్మికికూడ అనుకూల పురుషుడు దొరకవలెనను ఆశలు మొలచుచుండిన కతనను ఆమె వచ్చిపోవుచుండెడిది.

ఈ విధముగా నామెకు పదునేడవయేఁదాదికూడ దాటినది. కోరియో కోరకో యెంతమందినో ఇట్టి అతిథులనీమె యాదరించినది. కొందరితో సంభాషించినది. కొందరితో నవ్వినది. మరియొక దిల్లరిగుణములపిల్లయైనచో యీపాటికి ఈ అతతాయిజట్టులలో నేమయ్యెడిదోకాని ఆమె సుగుణసంపన్నయైన కారణమున వివాహామునకై తప్ప మరిదేనికిని ఆమెతొందర పడకుండెను. మాయగాండ్రకు

(తరువాయి 48-వ పేజీలో)